క్లుప్తంగా

వైద్యుల నియామకం


డాక్టర్ బాలకృష్ణ

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ ప్రాథమిక వైద్యశాల వైద్యులుగా ఎన్.బాలకృష్ణ, నిరోషాలను నియమిస్తూ జిల్లా వైద్యాధికారి బి.కళావతిబాయి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలోనే ఇన్‌చార్జిగా పనిచేసిన బాలకృష్ణను ఎంవీ.పాలెం బదిలీ చేసి సుబ్లేడ్‌లో పనిచేస్తున్న శ్రీధర్ మంచుకొండకు రాగా శ్రీధర్‌ను యథావిధిగా సుబ్లేడ్‌కు పంపిస్తూ బాలకృష్ణకు అదనంగా మధిరలో పని చేస్తున్న డాక్టర్ నిరోషాను మంచుకొండ ఆరోగ్యకేంద్రానికి కేటాయించారు.

చలివేంద్రం ప్రారంభం


ప్రారంభిస్తున్న ఎంపీటీ సూర్యనారాయణ

తిరుమలాయపాలెం: మండలంలోని కాకరవాయి గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీటీ సూర్యనారాయణ గురువారం ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్ కూతురు వివాహానికి రూ.10వేలు


పెళ్లి కానుక అందజేస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మంకు చెందిన ద్విచక్ర వాహనాల మెకానిక్ బంది అలీ కుమార్తె వివాహం సందర్భంగా మెకానిక్‌ల అసోసియేషన్ ద్వారా పెళ్లి కానుకగా రూ.10వేలు అందజేశారు. ఈ మేరకు గురువారం అసోసియేషన్ నగర అధ్యక్షుడు వంగాల కొండల్‌రావు, నున్నా అప్పారావు గురువారం నగదు అందజేయగా కొండల్‌రావు మాట్లాడారు. అసోసియేషన్‌ల సభ్యత్వం కలిగిన మెకానిక్ కుమార్తె పెళ్లి జరిగితే రూ.10 వేల కానుక ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగనబోయిన మురళి, అన్వర్, తటుకునూరి బ్రహ్మాచారి, మహంకాళి చారి, అల్లాడి రమేష్, గద్దం లాలయ్య, మీరా తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మంమయూరిసెంటర్: మార్చి 9న ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి సభ పోస్టర్లను గురువారం విజ్ఞానకేంద్రంలో ఆవిష్కరించారు. రాయల సుభాష్ చంద్రబోస్ ట్రస్ట్ చైర్మన్ గుర్రం అచ్చయ్య, గౌరవ అధ్యక్షులు వడ్డేల్లి కృష్ణమూర్తి, కోశాధికారి ఆళ్ల రామారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.నరేందర్, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు రవికుమార్, నాయకులు వెంకయ్య, పుల్లయ్య, జి.రామయ్య, అశోక్, నాగేశ్వరరావు, ఆర్.శివలింగం, శిరోమణి, టి.ఝాన్సీ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సంక్రాంతికి వస్తున్నాం
వినోద	తండేల్
సాయిరాం	మజాకా
ఆదిత్య	డ్రాగన్
శ్రీనివాస	శబ్దం

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	3
వంకాయ	28		20
బెండకాయ	48	పాలకూర	3
పచ్చిమిర్చి	28		20
కాకర	44	చుక్కకూర	3
బీర	48		20
దొండ	38	తోటకూర	3
పొట్లకాయ	40		20
చిక్కుడు	48	గోంగూర	4
గోరుచిక్కుడు	48		20
క్యాబేజీ	20	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	48		40
క్యారెట్	30	పుదీన	1
క్యాప్సికం	56		25
బీట్‌రూట్	34	-ఖమ్మం వ్యవసాయం	

గురువులు ఓటెత్తారు..

ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

- ఓటు వినియోగించుకున్న టీచర్లు
- ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుల పర్యవేక్షణ

ఖమ్మం సహకారనగర్: వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా పూర్తయింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగగా.. ఉదయం 7–30 గంటలకు ఏజెంట్ల సమక్షంలో అధికారులు ప్రక్రియను ప్రారంభించగా 8 నుంచి ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఖమ్మం నగరం(ఖమ్మం అర్బన్)లో రిక్కాబజార్ పాఠశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో ఉదయం 10గంటల వరకు పోలింగ్‌కు ఉపాధ్యాయులు ఆసక్తి చూపించలేదు. ఆ తర్వాత కొద్ది కొద్దిగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం నాలుగు పోలింగ్ బూత్‌లు ఉండగా వీటిలో 1,986 మంది ఓటర్లకుగాను 1,826 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 92 శాతం నమోదైంది.

విస్తృత ప్రచారాలు ..

రిక్కాబజార్ పోలింగ్ కేంద్రం సమీపంలోని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించాయి. పీఆర్‌టీయూ నాయకులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, టీపీటీఎఫ్, యుటీఎఫ్ నాయకులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఆర్‌యుపీపీ నాయకులు సర్వోత్తమ రెడ్డిని, సీపీఎస్‌ఈయు నాయకులు వెంకటస్వామిని, పీఆర్‌టీయు టీఎస్ నాయకులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిని, పూల రవీందర్, ఎస్.సుందర్‌రాజ్ తదితరులను గెలిపించాలని పలువురు విస్తృత ప్రచారం చేశారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డిన గెలిపించాలనా పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.


వేలికి సిరా చుక్క పెడుతున్న సిబ్బంది

➡ రూరల్‌లో..

ఖమ్మంరూరల్: మండలంలోని జలగంనగర్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో మొత్తం 488 ఓట్లకు 462 ఓట్లు పోలయ్యాయి. అందులో పురుషులు 302, మహిళలు 160 ఓట్లు ఉన్నాయి.

➡ ఏసీపీ, సీఐల పర్యవేక్షణలో..

రఘునాథపాలెం: మండలంలో నగర ఏసీపీ రమణమూర్తి, రఘునాథపాలెం సీఐ ఉస్మాన్‌షరీఫ్‌ల పర్యవేక్షణలో బందోబస్త్ నడుమ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 41 ఓట్లకుగాను 39 పోలయ్యాయి. పోటీ చేసిన అభ్యర్థుల తరుపున ఆయా సంఘాలు, పార్టీ నాయకులు ప్రచారం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

➡ కామేపల్లిలో..

కామేపల్లి: స్థానిక హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 85 మంది ఓటర్లు ఉండగా 81 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యాన బందోబస్త్ నిర్వహించారు.

➡ తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం: మండలకేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. మండలంలో మొత్తం 34 ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 29 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాన్ని సెక్టార్ ఆఫీసర్ సాయినాథ్ పరిశీలించారు.


గుర్తింపుకార్డులు చూపిస్తున్న ఉపాధ్యాయులు


ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయినులు

➡ అదనపు డీసీపీ తనిఖీ..

కూసుమంచి: మండలంలో మొత్తం 66 మంది ఓటర్లు ఉండగా వారికి కూసుమంచి ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు 61 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్సై నాగరాజు ఆధ్వర్యాన బందోబస్తు నిర్వహించగా అదనపు డీసీపీ ప్రసాదరావు పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

➡ నేలకొండపల్లిలో 93 శాతం..

నేలకొండపల్లి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన పోలింగ్ ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 55 ఓట్లుకు గాను, 51 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. ఈ మేరకు మండలంలోని 93 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు ప్రకటించారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద బీజేపీ, సీపీఎం, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు.


ఖమ్మంలోని రిక్కాబజార్ పాఠశాల కేంద్రంలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో ఉపాధ్యాయులు


నేలకొండపల్లి: పోలింగ్ కేంద్రంలో అధికారులు, ఏజెంట్లు


రఘునాథపాలెం: పోలీసుల పర్యవేక్షణ


కూసుమంచిలో..


కామేపల్లి: పోలింగ్ సామగ్రి తీసుకెళ్తున్న సిబ్బంది


ఖమ్మంరూరల్: జలగంనగర్‌లో..


తిరుమలాయపాలెంలో...


బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఏసీపీ రమణమూర్తి, సీఐలు


పోలింగ్ ముగియడంతో నాయకులను పంపిస్తున్న పోలీసులు


వీల్‌చైర్‌పై వస్తూ..



ఓటు హక్కు వినియోగించుకున్న అక్కాచెల్లెలు, భార్యాభర్తలు


మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకున్నా..

మిర్చిబోర్డు ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి


వినతిపత్రం అందజేస్తున్న సంఘాల ప్రతినిధులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు, కనీస మద్దతు ధర క్వింటాకు రూ.25 వేల రూపాయలు నిర్ణయించి కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ కొనుగోలుకు కృషి చేయాలని కోరుతూ గురువారం ఎమ్మెల్సీ తాతామధుకు అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో మిర్చి సాగవుతుందని రైతులకు వైరస్, తెగుళ్లు, నల్లి మూలంగా నష్టం జరిగిందని, మరోవైపు మార్కెట్లో సరైన ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఎగుమతులు ఎగుడు దిగుబడిపై రైతులకు సరైన అవగాహన లేకపోవడం, సరైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ధరల నియంత్రణ లేకపోవడం రైతులను బలితీసుకుంటున్న పరిస్థితుల్లో సమగ్ర మిర్చి సాగు విధానం రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. మిర్చి పంటను ఆహార పంటగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించే వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల పంటల జాబితాలో మిర్చి పంట చేర్చాలని కోరారు. ఈ మేరకు మార్చి 3 కలెక్టరేట్ ఎదుట నిర్వహించే రైతుల ధర్నాకు మద్దతు ఇవ్వాలని కోరారు. సంఘాల ప్రతినిధులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, కొండపర్తి గోవిందరావు, ఎస్‌కె.మీరా, చుంచు విజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కూలీకి పని కల్పిస్తాం

కామేపల్లి: ఉపాధి హామీ పథకంతో ప్రతీ కూలీకి పని కల్పిస్తామని ఏపీడీ వెంకటపతిరాజు అన్నారు. గురువారం మండలంలోని గోవింద్రాల గ్రామంలో వననర్సరీని పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకొని పనులు కల్పించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాన్ని మార్చి 31లోపు పూర్తి చేయాలన్నారు. వననర్సరీలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎండ తీవ్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల ఈజీఎస్ సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. ఈసీ వెంకటేశ్వర్లు, టీఏ, ఫీల్డ్ అసిసెంట్లు పాల్గొన్నారు.

భూముల గుర్తింపు వేగవంతం చేయాలి

తిరుమలాయపాలెం: మండలంలో ప్రభుత్వ భూముల గుర్తింపును వేగవంతం చేయాలని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ ఆదేశించారు. గురువారం తిరుమలాయపాలెం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రానైట్ క్వారీల గుర్తింపు, ప్రభుత్వ భూముల గుర్తింపుని పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీవీ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కూసుమంచి: కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పనిచేస్తున్న గైగోళ్లపల్లి గ్రామానికి చెందిన ఆడెపు వీరబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్య ఖర్చుల నిమిత్తం కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి రూ.10 వేలు, కంచర్ల సుధీర్‌రెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.2 వేలు సాయం చేశారు. ఈ నగదును కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి బాధితుడికి అందజేశారు. నాయకులు బారి వీరభద్రం, చాట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడిన రైతు

నేలకొండపల్లి: మట్టి తోలకం చేస్తుండగా ఓ రైతు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని కట్టుకాచారానికి చెందిన నాగేశ్వరరావు గురువారం తన ట్రాక్టర్ ద్వారా స్థానికంగా ఉన్న గుట్ట నుంచి మట్టి తీసుకెళ్తున్నాడు. ట్రాక్టర్‌లో మట్టి నింపుతున్న సమయాన ఆయన ప్రమాదవశాత్తు టైర్ కింద పడడంతో గాయాలయ్యాయి. దీంతో స్థానికులు నాగేశ్వరరావును సూర్యాపేట జిల్లా కోదాడలోని ఆస్పత్రికి తరలించారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారానికి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ఏర్పాటు చేశారు. సమస్యను ఏఈ కె.రామారావు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతరం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, అసిస్టెంట్ లైన్‌మెన్ సురేష్‌బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నూతన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అధికారులు, కాలనీవాసులు

స్టడీ టూర్‌కు కార్పొరేటర్లు

ఖమ్మంమయూరిసెంటర్: అభివృద్ధి చెందిన నగరాల్లో పాటిస్తున్న పద్ధతులను తెలుసుకునేలా కేఎంసీ కార్పొరేటర్లు, అధికారులను మూడు రోజుల పాటు స్టడీటూర్‌కు పూణే వెళ్లనున్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా కేఎంసీ నుండి 43 మంది కార్పొరేటర్లతో పాటు విభాగానికి ఒక అధికారి చొప్పున ప్రత్యేక బృందాన్ని పూడే పర్యటనకు పంపిస్తున్నట్లు కమిషనర్ అభిషేక్ అగస్త్య వెల్లడించారు. మార్చి 6 నుంచి 8 వరకు ఈ బృందం పూణేలో పర్యటించి పారిశుద్ధ్యం, పట్టణ నిర్వహణలో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులపై అవగాహన పెంపొందించుకోనున్నట్లు తెలిపారు. అవగాహన పొందిన అంశాలతో నగరాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు పారిశుధ్యంలో మెరుగైన విధానాలను అవలంభించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

ఆజాద్ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలు

ఖమ్మంమయూరిసెంటర్: చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో నూతన జాతీయ విద్యా విధానంపై పోరాడాలని, విద్యా కాషాయికరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు రావి శివరామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆజాద్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శివరామకృష్ణ మాట్లాడుతూ.. దేశ భక్తికి ప్రతీకగా.. వీరత్వానికి మారుపేరుగా నవతరానికి చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తిగా నిలిచాడన్నారు. నేటి తరం విద్యార్థులు, యువత ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ నూతన విద్యా విధానం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి వంశీ, జిల్లా నాయకులు నాగరాజు, నరేష్, గోపి, సాయి, మనోజ్, వెంకటేష్, భరత్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

వైభవంగా కల్యాణ మహోత్సవం


ఖమ్మంగాంధీచౌక్: కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

● ఖమ్మంగాంధీచౌక్: మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి నగరంలోని ట్రంకు రోడ్‌లో స్వయంభు శ్రీ గుంటు మల్లన్న ఆలయంలో శ్రీ భమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చందూరు రామకోటేశ్వర రావు పర్యవేక్షణలో అర్చకులు దాములూరి వీరభద్ర రావు, దాములూరి కృష్ణశర్మలు సాంప్రదాయ పద్ధతిలో కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లింగోద్భవ అభిషేకం, భజన కార్యక్రమాలతో భక్తులు జాగరణ చేశారు.

● కామేపల్లి: కామేపల్లిలోని బాలత్రిపురసుందరి ఇష్టకామేశ్వరిస్వామి దేవాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శివపార్వతుల కల్యాణోత్సవాలు పూర్ణాహుతితో ముగిశాయి. ఈ సందర్భంగా ప్రతీ రోజు హోమాలు జరగగా కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. వేద పండితులు బలగం భార్గవశర్మ బృందం అర్చకులు తుంగతుర్తి సాయిరామకృష్ణ, నరసింహాశర్మల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ గొట్టుపర్తి శివాజీ, మహంకాళి రామనర్సయ్య,బండి శ్రీనివాస్, శివాజీ, శేషారావు, శివకృష్ణ, సూర్యప్రకాశ్, హన్మంతరావు, సైదులు, శ్రీనివాసచారీ, సందీప్, బ్రహ్మం, కుమార్, మనోజ్, నాగేష్ ఉన్నారు.


కూసుమంచి: స్వామివారి ఊరేగింపు

● కూసుమంచి: కూసుమంచిలో శివపార్వతుల ఊరేగింపు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శివాలయం నుండి దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన పూల రథంలో ఉంచగా గ్రామంలో ఊరేగింపుగా తీసుకొచ్చారు. భక్తుల భజనలు, కోలాటం ఆకట్టుకున్నాయి. అదేవిధంగా కూసుమంచిలోని శివాలయంతో పాటు గట్టుసింగారం శివారు బూరేడుగుట్ట తండాలోని శ్రీ మునీశ్వరస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. మునీశ్వరస్వామి ఆలయాన్ని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జిలు తుంబూరు దయాకర్‌రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు సందర్శించి పూజలు నిర్వహించారు. అన్నదానాన్ని దయాకర్‌రెడ్డి ప్రారంభించగా మాజీ ఎంపీపీలు బాణోత్ శ్రీనివాస్ నాయక్, జూకూరి గోపాలరావు, మాజీ సర్పంచ్‌లు మూడ్ కోట్యానాయక్, చాట్ల పరుశురాం తదితరులు ఉన్నారు.

● ఖమ్మంఅర్బన్, రఘునాథపాలెం: నగరంలోని మధురానగర్ శ్రీనగర్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ సమర్థ సద్గురు సాయినాథ్ మందిరం నందు వేంచేసి ఉన్న ఉమామహేశ్వర స్వామి వారికి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా నగరంలోని కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులోని శివాలయంలో స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణ వేడుకలను దేవాలయ కమిటీ అధ్యక్షుడు, కార్పొరేటర్ నాగండ్లకోటి దంపతులు నిర్వహించారు. శివాయిగూడెం గుట్టపై ఉన్న శివాలయంలో స్వామి వారిని ఊరేగింపుగా తీసుకొచ్చి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. దేవాలయ బాధ్యులు జీడిమెట్ల రాంబాబు దంపతులు పట్టు వస్త్రాలు అందించి వేడుకలను నిర్వహించారు.


ఊరేగింపులో భక్తుల నృత్యాలు


కూసుమంచిలో..


ఖమ్మంఅర్బన్/రఘునాథపాలెం: మధురానగర్‌లో..


కైకొండాయిగూడెంలో..